# రెండవ కొరింథీ పత్రికలో, “అతిశయించుట”

## (Boasting in 2nd Corinthians)

## ఉపోద్ఘాతం

1వ భాగంలో గల మన చారిత్రాత్మక విశ్లేషణలో కొరింథీ సంఘ సమస్యలను గూర్చి మరియు వారి విభజనకు సాధ్యమైన మూలం గూర్చి మనం తెలుసుకున్నాం. ఇప్పుడు మనం పౌలు పత్రికలలో ఈ సమస్యకు దేవుడిచ్చిన దైవిక జవాబును తెలుసు కుని అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం. మన అభ్యాసం నుండి మనం తీసుకునే దైవిక సూత్రమే ఆయనిచ్చే జవాబు. “ఇక్కడ మరియు ఇప్పుడు”అనే అదే రకమైన సమస్యలకు మనం ఈ సూత్రాలను అన్వయించగలం. దేవుని వాక్యం నిత్య అన్వయింపునకు తగినదైయున్నది. ఇది పని చేసింది, ఇది పని చేస్తుంది మరియు పరిస్థితులన్నిటిలో మనలో ప్రతి ఒక్కరి కొరకు ఆయన వాక్యం పని చేస్తుంది.

“బైబిలు వాఖ్యాన సూత్రాలు” అనే పేరు గల పాఠం క్రింద రెండు చిన్న సంగతు లున్నాయి; వివరణాత్మకశాస్త్రం మరియు వ్యాఖ్యానశాస్త్రము (hermeneutics). వివరణాత్మకశాస్త్రం అనేది “అప్పుడు అక్కడ” దృశ్యంలో ఏం జరిగిందనే దానిని గూర్చినదైయుండెను. 1వ భాగంలో పత్రికలను మనం వివరణాత్మక సామీప్యంలో చూసినప్పుడు “అప్పుడు అక్కడ” పరిస్థితిని అర్థం చేసుకోవడానికి మనం చారిత్రాత్మక విశ్లేషణను చేసాం. మనం అసలైన సందర్భంలోను మరియు అసలైన సారాంశంలోను ఆసక్తిని కలిగియున్నాం; కాబట్టి, మనం చారిత్రాత్మక విశ్లేషణను మరియు సాహిత్యపరమైన విశ్లేషణను రెండిటిని చేస్తాము. 2వ భాగంలో మనం ఇంకా సాహిత్యపరమైన విశ్లేషణలో వివరణాత్మకమైన పనిని చేస్తున్నాం.

దైవిక వేదాంతము, నైతికత మరియు సాధకము అనేవి మనం దేవుని వాక్యా భ్యాసం నుండి నేర్చుకున్నవి. ఇవి కొరింథీ పత్రికలలో పొందుపర్చబడ్డాయి. మనకు వాటి యందు విశ్వాసమున్నది మరియు “ఇప్పుడు ఇక్కడ”లో మనం వాటి చేత కృపను పొందాము. ఇది “వ్యాఖ్యానశాస్త్రం” యొక్క ఫలితమైయున్నది. ఇది మనకు లేఖనాలు ఏమి అర్థమిచ్చుచున్నాయనే దాని గూర్చి ఉన్నది. లేఖనాల అర్థాన్ని గూర్చిన మన నిర్ణయం అసలైన గ్రహీతలకు అవేమి అర్థాన్నిచ్చాయో దాని చేత తప్పక నియంత్రించబడాలి.

ఈ పత్రికల మన అభ్యాసంలో మనం అన్వయించాల్సిన మరొక బైబిలు వ్యాఖ్యాన సూత్రం ఏమిటంటే: మనం గ్రంథకర్త శైలిని వెంబడించటం. ఈ పత్రికలలో పౌలు సమాచారమంతటిని ఎలా నిర్మించాడో మనం కనుక్కోవాల్సిన అవసరమున్నది. “అతిశయించుట” అనే పదంతో పౌలు చేసినట్లుగా ఒక గ్రంథకర్త ఒక పదాన్ని గాని వాక్యాన్ని గాని పదే పదే చెబుతున్నట్లయితే దానిని మనం గమనిస్తాం. మన ప్రశ్న ఏమిటంటే: “అతడు తన ఆలోచనా సరళికి సంబంధించి ఈ పదాన్ని ఎలా ఉప యోగిస్తున్నాడు?” ఈ పత్రికలలో గ్రంథకర్త శైలిపై ఈ పదం ప్రభావం చూపిస్తుందా? అతడు ప్రకటిస్తున్న సారాంశ నిర్మాణం కోసం అది ఎలా ఉపయోగపడవచ్చు? 1వ కొరింథీ పత్రికకు సంబంధించి మన గత పాఠంలో **అతిశయం, అతిశయించుట మరియు ఉప్పొంగుట** అనే పదాలను గూర్చిన విచారణను మనం ప్రారంభించాం. అలాగే 2వ కొరింథీ పత్రికలోని ఈ పాఠంలో కూడా మనం అదే అభ్యాసాన్ని కొనసాగిద్దాం. మరలా వీటిని చూడండి: 2 కొరింథీ. 1:12, 14; 5:12; 7:14; 8:24; 9:2, 4; 10:8, 13-17; 11:10, 12, 16, 18, 21, 30; 12:1,5.

## పాఠం

> *మా **అతిశయమేదనగా, లౌకిక జ్ఞానము** ననుసరింపక, దేవుడనుగ్రహించు పరిశుద్ధత తోను నిష్కాపట్యముతోను దేవుని కృపనే అనుసరించి లోకములో నడుచుకొంటి మనియు, విశేషముగా మీ యెడలను నడుచుకొంటిమనియు, మా మనస్సాక్షి సాక్ష్యమి చ్చుటయే. మీరు చదువుకొని పూర్తిగా గ్రహించిన సంగతులు తప్ప, మరేవియు మీకు వ్రాయుట లేదు; కడవరకు వీటిని ఒప్పుకొందురని నిరీక్షించుచున్నాము. మరియు మన ప్రభువైన యేసు యొక్క దినమందు మీరు మాకేలాగో, ఆలాగే మేము మీకును **అతిశయకారణమై** యుందుమని, మీరు కొంతమట్టుకు మమ్మును ఒప్పుకొనియున్నారు.*
>
> *2 కొరింథీ. 1:12-14.*

కొరింథీయులకు పౌలు వ్రాసిన చివరి పత్రికలోని నిర్మాణంలో ఇది అతని ప్రారంభపు మాట. పైన చెప్పబడిన ఆలోచనలో అతడు అతిశయం, మనస్సాక్షి మరియు జ్ఞానము అనే వాటిని వాడియున్నాడని గమనించండి. పత్రికలలో మనం ఆలోచన వెంబడి ఆలోచనను చదువుతాం. అసలైన పత్రికలలో పేరాగ్రాఫ్‌లేమీ లేవు. **1వ కొరింథీ పత్రిక యొక్క నిర్మాణంలోని** మొదటి పెద్ద ఆలోచనా సమాహారంలో అతిశయం, జ్ఞానము మరియు మనస్సాక్షి అనేవి ముఖ్య పదాలైయున్నవి. పౌలు 1వ కొరింథీ పత్రికలోని మొదటి ఐదు అధ్యాయాలలో **అతిశయం** అనే పదాన్ని ఒక సాంకేతిక పదంవలె వాడియుండగా **2వ కొరింథీ పత్రికలో** కూడా ఆ పదాన్ని సాంకేతిక పదంవలె వాడటం కొనసాగించాడని చెప్పడానికి ఇది మనకు కీలక ఆధారమై ఉండగలదు. ఒక పదం దాని సాధారణ వాడకంలో ఇచ్చే అర్థం కంటే ఎక్కువ అర్థాన్నిచ్చునట్లు గ్రంథకర్త నిర్మించేదే సాంకేతిక పదం.

పైన చెప్పబడిన లేఖనం మనకు పౌలు మరియు సంఘం మధ్య గల సంబంధ నాటకీయతను పరిచయం చేసే అతని ప్రారంభపు మాటయైయున్నది. ఈ నాటకీయతను బయల్పరిచే సారాంశం మొదటి ఏడు అధ్యాయాలలో కనబడుతుంది. అవి ఈ సారాంశం కోసం నిర్మాణాన్ని రూపొంది

స్తాయి. మనం నాటకీయతను అనుసరించు నిమిత్తం మన అభ్యాసంలో ఉన్న పౌలు ఏకైక రచనాశైలి యొక్క గొప్ప ప్రాముఖ్యత తప్పక గ్రహించబడాలి. క్రైస్తవ వేదాంతాన్ని గూర్చి, క్రైస్తవ నైతికతను గూర్చి మరియు క్రైస్తవ సాధకాన్ని గూర్చి మనం నేర్చుకునే పలు రకాల గొప్ప పాఠాలు ఈ నాటకీయతలోనే ఉన్నాయి. ఇదంతయు మన “ఇక్కడ ఇప్పుడు” అనే అన్వయింపు కోసం మనం పొందేదైయున్నది. ఈ వరుసలో ఉన్న పాఠాలను మనం భవిష్యత్తులో చదువుతాము. గ్రంథకర్త **అతిశయించుట** అనే దానిని ఒక ప్రత్యేకమైన పదంగాఎలా వాడాడో విచారించడమే ఈ పాఠంలో మన **ఉద్దేశం,** వాస్తవానికి అతడు ఆ పదాన్ని ప్రత్యేకించి వాడెను. అతనికి మరియు సంఘానికి మధ్యనున్న సంబంధ సమస్యను పరిష్కరించేలా అతని భాషను బలపర్చడానికి అదెలా వాడబడిందో మనం గ్రహించడానికి ప్రయత్నిద్దాం. సంఘంలోని విభజన సమస్యను పరిష్కరించడంలో వారి సహవాసము యొక్క ఆరోగ్యం కూడా ఒక ముఖ్య కారకమై యుండెను. అతిశ యించుట మరియు అతని శైలియైన -ఆలోచనా సరళికి మధ్యనున్న సంబంధాన్ని మనం చూద్దాం. ఉదాహరణకు, మొదటి ఏడు అధ్యాయాల నిర్మాణంలో మనకు కనబడే నాటకీయతను అతడెలా ముగించాడో ఈ క్రింద ఉంది:

> *ఇందుచేత మేము ఆదరింపబడితిమి. అంతే కాదు, మాకు ఈ ఆదరణ కలిగినప్పుడు తీతు యొక్క ఆత్మ మీ అందరి వలన విశ్రాంతి పొందినందున అతని సంతోషమును చూచి మరి యెక్కువగా మేము సంతోషించితిమి. ఏలయనగా, నేనతని యెదుట మీ విషయమై ఏ* ***అతిశయపు*** *మాటలు చెప్పినను నేను సిగ్గుపరచబడలేదు మేమేలాగు అన్నిటిని మీతో నిజముగా చెప్పితిమో ఆలాగే మేము తీతు ఎదుట మీ విషయమై చెప్పిన* ***అతిశయపు*** *మాటలు నిజమని కనబడెను. 2 కొరింథీ. 7:13, 14.*

పౌలు తన వర్తమానానికి శక్తినివ్వడానికి **అతిశయించుట** అనే పదాన్ని వాడినట్లు కన్పిస్తుంది. నాటకం కోసం దృశ్యాన్ని ఏర్పరిచే రెండు విషయాలున్నాయి. ఒకటి, కొరింథుకు రావడానికి పౌలు తన ప్రణాళికలను ఆలస్యం చేశాడు. అతడు 1వ కొరింథీ పత్రికను వ్రాయడానికి ముందు ఈ పర్యటన చేస్తానని వాగ్దానం చేసాడు (1 కొరింథీ. 4:18). అతడు తన పత్రిక చివరిలో వాగ్దానాన్ని తిరిగి చెప్పాడు; అయినను, అతడు 2వ కొరింథీ పత్రికను వ్రాయడానికి ముందు అతడు తన మనస్సును మార్చుకున్నాడు (1 కొరింథీ. 16:5; 2 కొరింథీ. 2:15-17). అతడ్ని అనుమానించే వారితో అతడిలా అన్నాడు, “చపలచిత్తుడనుగా నడుచుకొంటినా?” (2 కొరింథీ. 1:17). పౌలుతో పాటు తన అపొస్తలత్వంలో పని చేసినవారు తమ ప్రయాణాల ప్రణాళికలను రూపొందించుకొను విషయాలలో లోక జ్ఞానాన్ని ఉపయోగించిన దానిని బట్టి కొంత మంది సంఘసభ్యులు వారితో పాటు పౌలు మీద నిందను మోపారు. రెండవ విషయం మరియు మొదటి ఏడు అధ్యాయాల యందున్న ఈ నాటకంలో ముఖ్య కారణంగా కనిపించేది సంఘ క్రమశిక్షణ మరియు సంఘ క్షమాపణ. మనం దీనిని తర్వాత మరింత వివరణాత్మకముగా అధ్యయనం చేయడానికి ప్రస్తుతం ప్రక్కన పెడదాం.

తీతు గొప్ప వార్తతో వచ్చాడు. పౌలు ఇలా వ్రాసాడు, “అతడు మీ అత్యభిలాషను మీ అంగలార్పును నా విషయమై మీకు కలిగిన అత్యాసక్తిని మాకు తెలుపుచు, తాను మీ విషయమై పొందిన ఆదరణవలన కూడ మమ్మును ఆదరించెను గనుక నేను మరి ఎక్కువగ సంతోషించితిని” (2 కొరింథీ. 7:7). పౌలు “అతిశయించుట” అనే మాటను ఉపయోగించుటతో, తీతు రాకను గూర్చిన నాటకంలో దానిని అతడెలా చేర్చాడో గమనించండి.

ఈ నివేదిక, పైన చెప్పబడిన రెండు విషయాలను పరిష్కరించినప్పటికినీ, సంఘంలో ఉన్న లోతైన సమస్యలు; విభజన మరియు దుర్నీతి అనే వాటిని ఇది పరిష్కరించలేదు (2 కొరింథీ. 12:21; 13:10). యెరూషలేములో ఉన్న పేదవారైన పరిశుద్ధుల కోసం చందాను పోగు చేసే కార్యక్రమం పట్టాలు తప్పిన విషయము కూడా ఉన్నది, పైన జరిగిన నాటకం వలన కనీసం కొంత వరకు ఈ చందా కార్యక్రమం మరుగున పడింది (2 కొరింథీ. 8:1-9:15).

ఈ పత్రికలో పౌలు తన సారాంశానికి శక్తివంతమైన ఉద్రేకాన్ని కలుపడానికి **అతిశయం, అతిశయించుట మరియు ఉప్పొంగుట** అనే పదాలను అతడెలా ఉపయోగించాడో మనం తెలుసుకునే దానిలో భాగంగా 2వ కొరింథీ పత్రికలోని రెండో భాగంలోకి వెళ్దాం.

> *తీతు ఎవడని యెవరైన అడిగినయెడల అతడు నా పాలివాడును మీ విషయములో నా జత పనివాడునైయున్నాడనియు; -మన సహోదరులెవరని అడిగిన యెడల వారు సంఘముల దూతలును క్రీస్తు మహిమయునై యున్నారనియు నేను చెప్పుచున్నాను. కాబట్టి మీ ప్రేమ యదార్థమైనదనియు మీ విషయమైన మా అతిశయము వ్యర్థము కాదనియు వారికి సంఘములయెదుట కనుపరచుడి.*
> *2 కొరింథీ. 8:23, 24.*

1వ కొరింథీలో పౌలు యొక్క దరువు “మనుష్యులయందు అతిశయపడకూడదు” అనే దాని గూర్చినదైయున్నది. ఈ పత్రికలో అతని స్వంత మనస్సాక్షి యొక్క సాక్ష్యమును గూర్చిఅతడు అతిశయించాడు (2 కొరింథీ. 1:12). “పై రూపము నందే అతిశయపడు వారి” పట్ల అతడు వ్యతిరేకంగా మాట్లాడకముందు వారు అతని “అంతరంగ పురుషుని” గూర్చి అతిశయిం చాలని వారిని కోరాడు (2 కొరింథీ. 5:12). “ప్రభువైన యేసు యొక్క దినమందు” అతడు వారిని గూర్చి అతిశయించాలని ప్రణాళిక కలిగియున్నాడు (2 కొరింథీ. 1:14). “అతిశయించువాడు ప్రభువు నందే అతిశయింపవలెను” (1 కొరింథీ. 1:31) అని యిర్మీయా చెప్పిన ప్రకారం గనుక మనం చేస్తే అతిశయించుట మంచిదే. అవసరతలో నున్న ఇతర క్రైస్తవులకు సంఘము సహాయం చేయునట్లు సంఘాన్ని ప్రోత్సహించటానికి అతడు ఈ సాంకేతిక పదాన్ని ఉపయోగించాడు.

*మీ మనస్సు సిద్ధమైయున్నదని నేనెరుగుదును. అందువలన -సంవత్సరము నుండి అకయ సిద్ధపడియున్నదని చెప్పి, నేను మిమ్మును గూర్చి మాసిదోనియవారి యెదుట అతిశయపడుచున్నాను; మీ ఆసక్తిని చూచి అనేకులు ప్రేరేపింపబడిరి. అయితే మిమ్మును గూర్చిన మా అతిశయము ఈ విషయములో వ్యర్థము కాకుండునట్లు, నేను చెప్పిన ప్రకారము మీరు సిద్ధముగా ఉండుటకై యీ సహోదరులను పంపితిని.* *2 కొరింథీ. 9:2, 3.*

2వ కొరింథీ పత్రిక కొరకైన పూర్తి నిర్మాణాన్ని వృద్ధి చేయడానికి పౌలు మూడు భాగాలను నిర్వహించాడు. ప్రతి భాగంలోను అతడు ఉంచిన సారాంశం సంపూర్తిగా విభిన్నమైన స్వభావంగలదై యున్నది; అయినను, ప్రతి భాగంలోను **అతిశయించుట** అనే పదం ముఖ్య పాత్రను పోషిస్తుంది. సంఘము మరియు అతని మధ్యనున్న ప్రేమ విషయాన్ని గూర్చి మొదట అతడు నాటకమును వృద్ధిపరిచాడు. తర్వాత అతడు ప్రేమను వృద్ధి చేయడానికి, ఇతరులకు సహాయం చేయడానికి మరియు దేవుడ్ని స్తుతించడానికి దైవిక సూత్రాలను తెలియజేసాడు. యెరూషలేములో ఉన్న పేదవారైన పరిశుద్ధులకు సహాయం చేయు ప్రణాళికా నిర్మాణంలో ఈ సారాంశాన్ని పొందుపరిచాడు (1 కొరింథీ. 16:1-4). చివరిగా, పదవ అధ్యాయం నుండి పదమూడవ అధ్యాయం వరకు గల భాగంలో మనం “ఎవరు ఎవరో” తెలుసుకొనునట్లు -‘మీరు,’ ‘మేము’ మరియు ‘వారు’ అనే భాగాన్ని కలిగియున్నాం. అతిశయించుట అనేది అంశము. దయచేసి 1వ భాగం మూడవపాఠాన్ని మరొక్కసారి చూడండి.

ఒక్క పదవ అధ్యాయంలోనే పౌలు అతిశయం మరియు అతిశయించుట అనే పదాలను ఎనిమిది సార్లు ఉపయోగిస్తాడు. ఒకసారి అతడిలా అన్నాడు, “పడద్రోయు టకు కాక మిమ్మును కట్టుటకే ప్రభువు మాకు అనుగ్రహించిన **అధికారమును** గూర్చి నేనొకవేళ కొంచెము అధికముగా **అతిశయపడినను** నేను సిగ్గుపరచబడను” (2 కొరింథీ. 10:8). కొరింథీ సంఘంలో విభజన సమస్యకు కారణమవుతున్న వారి పైకి పౌలు ఈ భాగంలో తెరను వెనక్కి లాగుతున్నాడు. అతడు తనకు తానే వ్యతిరేకుల ఎదురుగా సిగ్గుపడకుండా అతిశయిస్తాడు.

అతడు తాను “పని చేసే చోటు” యొక్క అవధులకు సంబంధించి ఆరుసార్లు అతిశయించుట అనే పదాన్ని వాడాడు. దేవుని కోసం సంఘాలను కట్టడానికి అతడు యేసుతో పాటు సహ-నిర్మాణకుడైయుండునట్లు పిలువబడ్డాడు. ఇది కలహముతో కూడిన సువార్త ప్రకటనను ప్రేరేపించినది. సంఘము ఈ చర్యలో చేరునట్లు ఆజ్ఞను పొందింది (మత్తయి 28:20). “మీ విశ్వాసము అభివృద్ధియైన కొలది మాకనుగ్రహింప బడిన మేరలకు లోపలనే సువార్త మరి విశేషముగా వ్యాపింప జేయుచు, మీ ఆవలి ప్రదేశములలో కూడ సువార్త ప్రకటించునట్లుగా, మేము మీ మూలముగా ఘనపరచ బడుదుమని నిరీక్షించుచున్నామే గాని...” (2 కొరింథీ. 10:15, 16) అని అతడన్నాడు. ఒక సువార్తికునిగా అతడు పొందిన విజయాన్ని బట్టి మరియు అతని పనివలన ఫలితమైయుండిన సంఘ విజయాన్ని బట్టి అతడు అతిశయిస్తాడు. సువార్తీకరణ చేయడాన్ని గనుక సంఘం కొనసాగించ లేకపోతే, ప్రభువు సంఘము కోసం పునాది వేసిన సువార్తికుని విజయాన్ని అది తగ్గిస్తుంది. చివరిగా, మరలా అతడు యిర్మీయా మాటలను చెప్పిన తర్వాత అతిశయించే అంశాన్ని గూర్చిన దైవిక సూత్రాన్ని తెలిపాడు.

*“**అతిశయించువాడు** ప్రభువునందే **అతిశయింపవలెను**. ప్రభువు మెచ్చుకొనువాడే యోగ్యుడు గాని తన్ను తానే మెచ్చుకొనువాడు యోగ్యుడుకాడు.”* *2 కొరింథీ. 10:17, 18.*

పౌలు పదకొండవ అధ్యాయంలో సంభాషణ మారుస్తున్నాడు. “కొంచెమ వివేకముగా నేను మాటలాడినను మీరు సహింపవలెనని...” అనే మాటతో అతడు గ్రహీతలను సిద్ధపరిచాడు. ఆ తర్వాత అతడిలా చెప్పాడు, “నేనీలాగు అతిశయ పడకుండ, నన్ను ఆటంకపరచుటకు ఎవరి తరము కాదు.” కొరింథీ సంఘము వలన అతడు సహాయం పొందనందున దానిని గూర్చి అతడు అతిశయపడుతున్నాడు. గనుక అతడు ఇలా అన్నాడు, “అతిశయ కారణము వెదకువారు ఏ విషయములో అతిశయించుచున్నారో, ఆ విషయములో వారును మా వలెనే యున్నారని కనబడు నిమిత్తము వారికి కారణము దొరకకుండ కొట్టివేయుటకు...” (2 కొరింథీ. 11:10, 11, 12).

“నేను అవివేకినని యెవడును తలంచవద్దని మరల చెప్పుచున్నాను. అట్లు తలంచినయెడల నేను కొంచెము అతిశయపడునట్లు నన్ను అవివేకినైనట్టుగానే చేర్చుకొనుడి” (2 కొరింథీ. 11:16) అని చెప్పుటతో పౌలు తన అవివేకాన్ని నొక్కివక్కాణి స్తున్నాడు. అతడు “అతిశయించుట” అనే ఈ ఇంద్రజాల పదాన్ని (magic word) ఒక అవివేకి పాత్ర యొక్క సందర్భంలో నాలుగు సార్లు వాడెను. ఆ తర్వాత అతడు తన సంగతిని స్పష్టం చేయడానికి తన సాహిత్యపరమైన సాధనం “అతిశయం” అనే పదాన్ని వాడెను. “అతిశయపడవలసియుంటే నేను **నా బలహీనత** విషయమైన సంగతులను గూర్చియే అతిశయపడుదును” (2 కొరింథీ. 11:30).

“అపొస్తలుల వేషము ధరించుకొనువారైయుండి, దొంగ అపొస్తలులును మోసగాండ్రగు పని వారిని” బయట పెట్టటానికి అవివేకిగా అతిశయపడునట్లు కఠినమైన అడుగు వేయాలని పౌలుకు తెలిసినట్లు కన్పిస్తుంది. అయినను, **అతిశయపడే** అవివేకి పాత్రను చిత్రించిన తర్వాత, అతడు హఠాత్తుగా తన బలహీనతలను గూర్చి అతిశయించడం ప్రారంభించాడు (2 కొరింథీ. 12:5, 9). ఇది ఖచ్చితంగా గ్రహీతలను ఆశ్చర్యంలో ముంచెత్తింది. తమ బలహీనతలను గూర్చి అతిశయించేదెవరు? అతడొక వెర్రివాడని చాలా మంది తప్పకుండా అనుకునే ఉంటారు; ప్రతిఫలంగా, ప్రభువు తనకేమి చెప్పాడో పౌలు వివరించాడు. “నా కృప నీకు చాలును, బలహీనత యందు నా శక్తి పరిపూర్ణమగుచున్నదని ఆయన నాతో చెప్పెను.” అందుచేత, “కాగా క్రీస్తు శక్తి నా మీద నిలిచియుండు నిమిత్తము, విశేషముగా నా **బలహీనతలయందే** బహు సంతోషముగా అతిశయపడుదును” (2 కొరింథీ. 12:9) అని పౌలు చెప్పాడు.

పౌలు తన పత్రికలలో “అతిశయించుట” అనే పదాన్ని దాని సాధారణ వాడకం కంటేఎక్కువగా వాడియున్నాడు. అంటే ఈ పదం తన పత్రికలలో మరింత బలమైన అర్థాన్ని ఇవ్వాలని అతడు స్పష్టంగా తలంచాడు. అతని పత్రికలను చదివేవారు ఎవరైనా సరే నేటికి కూడా వారు “అతిశయించుట” అనే దానికి ఒక పతాకం తగిలిస్తారు.

బహుశ అతని చివరి అతిశయాన్ని గూర్చి తన వ్యతిరేకులు ఎవరూ అడ్డుచెప్పి యుండరు:

> ***అతిశయపడుట*** *నాకు తగదు గాని అతిశయపడవలసివచ్చినది. ప్రభువు* ***దర్శనములను*** *గూర్చియు* ***ప్రత్యక్షతలను*** *గూర్చియు చెప్పుదును. క్రీస్తునందున్న యొక మనుష్యుని నేనెరుదుగును. అతడు పదునాలుగు సంవత్సరముల క్రిందట మూడవ ఆకాశమునకు కొనిపోబడెను; అతడు శరీరముతో కొనపోబడెనో నేనెరుగను; శరీరములేక కొనిపోబడెనో నేనెరుగను, అది దేవునికే తెలియును.*
>
> *2 కొరింథీ. 12:1, 2.*

## చర్చ కోసం ప్రశ్నలు

1. బైబిల్ అభ్యాసం యొక్క చారిత్రాత్మక కోణాన్ని మనం “ఇక్కడ మరియు ఇప్పుడు” అనే చోటికి తీసుకురాలేము. ఈ పత్రికలలోని మన అభ్యాసమందు “అప్పుడు మరియు అక్కడ” అనే చోటు నుండి మనం నేర్చుకొనగలిగే మూడు సంగతులను పేర్కొనండి.
2. మనం చారిత్రాత్మక మరియు సాహిత్యపరమైన విశ్లేషణను చేస్తున్నాం, ఎందుకంటే బైబిల్లో గాని మెయిల్ (ఉత్తరాల) బాక్సులో గాని కనబడే ఒక ఉత్తరాన్ని చదవడానికి ఇవి చెల్లుబాటయ్యే సూత్రాలు. ఈ పాఠంలో మనం నేర్చుకున్న మరొక బైబిల్ వ్యాఖ్యాన సూత్రాన్ని పేర్కొనండి.
3. మనం కథలలో చదువుతుండగా మనం ఒక వ్యక్తిగత వృత్తాంతము నుండి మరొక వ్యక్తిగత వృత్తాంతమునకు వెళ్తూ ఉంటాం. ఒక పత్రిక ద్వారా మనం ఎలా ముందుకు వెళ్తాం?
4. పౌలు తన పత్రికలలో తరచూ “అతిశయం” అనే పదాన్ని మరియు దాని పర్యాయ పదాలను వాడెను. ఏ భావంలో అవి ఒక సాంకేతిక పదంగా పిలువబడతాయి?
5. 2వ కొరింథీ పత్రికలోని మొదటి ఏడు అధ్యాయాలలో ఉన్న నాటకమును ఏర్పరిచే ఒక విషయాన్ని వివరించండి.
6. తీతు ఈ నాటకీయతలో ఒక భాగంగా ఎలా మారాడు?
7. సంఘం తన గురించి అతిశయించాలని పౌలు కోరాడు. ఎవర్ని గూర్చి సంఘ సభ్యులు అతిశయించాలని అతడు కోరాడు? అతడు ఏ కోణంలో వారు అతిశ యించాలని కోరాడు?
8. చివరిగా పౌలు అతిశయించాలని నిర్ణయించుకున్న వ్యక్తిగత గుణలక్షణం ఏమిటి?
9. కొరింథీ సంఘాన్ని గూర్చి అతిశయించుటకు పౌలు ఎప్పుడు ప్రణాళిక వేసాడు?
10. 2వ కొరింథీ పత్రిక యొక్క మూడు భాగాలను పేర్కొనండి. సారాంశం ఎలా విభిన్నమైనది?
11. పౌలు తన అవివేకమైన అతిశయాన్ని గూర్చిన దూషణననుసరించి ఏ భావంలో అతడు హఠాత్తుగా తన అతిశయపడు విధానం మార్చుకున్నాడు?
12. అతిశయించుట అనే పదాన్ని సాంకేతిక పదంగా వాడుటలో ఉన్న అతని జ్ఞానాన్ని మీ జవాబు ఎలా చూపెడుతుంది?